ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.10.2024 మధ్యాహ్నం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ స్పెషల్ పోలీసులు నిరసనలు చేపట్టకుండా సంయమనం పాటించాలని వారి సమస్యలను పరిష్కరిస్తామని డీజీపీ జితేందర్ హామీ ఇచ్చారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా స్పరషల్ పోలీసులు నిరసనలు కొనసాగుతున్నాయి.
2. రాష్ట్రవ్యాప్తంగా అంతరాయం లేకుండా త్రాగునీరు సరఫరా చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.
3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం హైదరాబాద్ లోని సచివాలయంలో జరుగింది.
4. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ, విదేశాల ప్రజలతో తన మనసులోని భావాలను పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

------------------------------

**DGP**

తెలంగాణ స్పెషల్ పోలీసులు నిరసనలు చేపట్టకుండా సంయమనం పాటించాలని డీజీపీ జితేందర్ విజ్ఞప్తి చేశారు. ఆర్మ్ డ్ రిజర్వు, సివిల్ పోలీసుల వలే తమను కూడ సమానంగా చూడాలని కోరుతూ తెలంగాణ స్పెషల్ పోలీస్ కానిస్టేబుళ్లు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు కూడ నిరసన జరపడం పై డీజీపీ స్పందించారు. ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పోలీసు బలగాల క్రమశిక్షణ ప్రతిష్టపై ప్రతికూల ప్రభావం చూపుతుందని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు డీజీఎస్పీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ సిబ్బంది క్రమ శిక్షన రాహిత్యానికి పాల్పడరాదని సూచించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న నియమ నిబంధనలే తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా కొనసాగుతున్నాయని టీజీఎస్పీ పోలీసుల సమస్యలను వీలైనంత త్వరలో మానవత దృక్పథంతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమాండెంట్లు, సీనియర్ అధికారులు నిర్వహించే ధర్బార్ల వంటి అధికారిక వ్యవస్థల ద్వారా టీజీఎస్పీ పోలీసులు తమ అభ్యంతరాలను తెలపాలని విజ్ఞప్తి చేశారు.

**PN**

------------------------

**యాడ్ డీజీపీ**

ఇలా ఉండగా ఈరోజు కూడ వివిధ బెటాలియన్లకు చెందిన స్పెషల్ పోలీసు సిబ్బంది నిరసనలు చేపట్టారు. వరంగల్ లోని మామ్నూర్ బెటాలియన్ కమాండెంట్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. కాగా నల్గొండలో 12వ బెటాలియన్ పోలీసు సిబ్బంది నిరసన చేపడుతుండగా నల్గొండ రూరల్ ఎస్ఐ

సైదాబాబు స్పెషల్ పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో అనుచితంగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో కూడ స్పెషల్ పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు నిరసన చేపట్టారు. మంచిర్యాల పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి వద్ద గుడిపేట బెటాలియన్ పోలీసుల కుటుంబ సభ్యులు నిరసన నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 5వ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు నిరసన ర్యాలీ నిర్వహించారు.

**PN**

----------------------------

**WATER SUPPLY**

రాష్ట్రంలో అంతరాయం లేకుండా త్రాగునీటిని సరఫరా చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. స్థానిక నీటి వనరులు, జలాశయాల్లో ఉన్న నీటిని ఇందుకొరకు వినియోగించుకోవాలని సూచించారు. ఈ రోజు హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ మిషన్ భగీరథ కార్యాలయంలో జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తూ తాగునీటి సరఫరాకు 5 లేదా 6 నియోజకవర్గాలను ఒక యూనిట్ కింద పరిగణించి అవసరమైన ప్రణాళికను రూపొందించాలని మంత్రి చెప్పారు. మిషన్ భగీరథ కింద అన్ని గ్రామాలకు తాగు నీటి సరఫరా జరుగుతున్నప్పటికి కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఇంకా బోరు బావులు ఆర్వో ప్లాంట్లపై ఆధారపడుతున్నారని అన్నారు. నీటి సరఫరా నాణ్యతలో మిషన్ భగీరథ అధికారులు ప్రజల నమ్మకాన్ని

చొరగొనాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ ఇతర అదికారులు పాల్గొన్నారు.

PN

-----------------------------

**CABINET**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రి వర్గం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో సమావేశం జరిగింది. ఉస్మానియా ఆసుపత్రిని మరోచోట నిర్మించడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రెరాలో టీజీపీఎస్సీ కింద 50కి పైగా పోస్టులు భర్త చేయడానికి రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో మూసీ నది పునరుజ్జీవ పథకం కింద నిర్వాసితులకు అందించాల్సిన ప్రయోజనాలపై నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోంది. ధరణి పోర్టల్ ను భూమాత పోర్టల్ గా మార్పు, భూ యాజమాన్య హక్కుల సమస్యల పరిష్కారానికి అప్పిలేట్ అథారిటీ ఏర్పాటు, కొత్త రెవెన్యూ చట్టం గురించి చర్చించిస్తున్నట్లు తెలుస్తుంది. ఇవే కాకుండా హైడ్రా ప్రాజెక్టు ఎజెండా నిర్ధారణ, ఉద్యోగులకు ఇచ్చే డీఏలు, ధాన్యం సేకరణ, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

SDP

-----------------------------

**అటవీశాఖ**

రాష్ట్ర ప్రగతికి జీవనాడు లైన రహదారుల నిర్మాణం.. ఆగిపోతే.. అది రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, జీవన ప్రమాణాల పెంపుకు ఆటంకంగా మారుతుందని రాష్ట్ర రోడ్లు భావనల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సచివాలయంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన ఛాంబర్ లో అటవీశాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి అటవీ అనుమతులపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 5 సంవత్సరాలుగా 35 కు పైగా రోడ్ ప్రాజెక్టులు అటవీ అనుమతులు లేక ఆగిపోయాయని.. ప్రజల దైనందిన జీవితాలను ప్రభావితం చేసే ఇలాంటి రహదారులు అటవీ అనుమతులు లేక ఆగిపోవడం బాధాకరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. త్వరగతిన అటవీ సఖ అనుమతులు సాధించాలని ఆదికారులను కోరారు.

**PN**

-------------------------

**స్కిల్స్ విశ్వవిద్యాలయం**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన కందుకూరు మండలంలో మీర్ ఖాన్ పేటలో స్కిల్స్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (MEIL) ముందుకొచ్చింది. మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి 200 కోట్లు రూపాయలు కేటాయించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులు ఉండేలా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు కంపెనీ ముందుకు వచ్చింది.రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి

నేతృత్వంలో ఆ కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపింది.ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మెఘా కంపెనీ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది.

**PN**

-------------------------

**GUSSADI KANAKARAJU**

అనారోగ్యంతో నిన్న సాయంత్రం మరణించిన పద్మశ్రీ పురస్కారం గ్రహీత, గుస్సాడీ నృత్య కళాకారుడు కనకరాజు కు ఈ రోజు అంత్యక్రియలు తెలంకొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మర్లవాయి గ్రామంలో అధికారిక లాంఛనాలతో జరిగాయి. అంత్యక్రియల్లో స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ శ్రీనివాస రావులు ఇతర అధికారుల పాల్గొన్నారు.

**PTC**

----------------------

**PM-MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ, విదేశాల ప్రజలతో తన మనసులోని భావాలను పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది 115వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ యొక్క అన్ని నెట్‌వర్క్ లపై, AIR న్యూస్ వెబ్‌సైట్, newssonair మొబైల్ యాప్‌లో కూడా ప్రసారమవుతుంది. ఇది AIR న్యూస్, DD న్యూస్, PMO, సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖల YouTube ఛానెళ్ళలో ప్రత్యక్ష ప్రసారం

జరుగుతుంది. హిందీ ప్రసంగం తర్వాత వెనువెంటనే ఆయా ప్రాంతీయ భాషల్లో అనువాద ప్రసంగం కూడా ప్రసారమవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాధాన్ని పునఃప్రసారం చేస్తాయి.

**NSD**

----------------------

**ఈటల**

ఆరు గ్యారెంటీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్టును ఉపయోగించుకుంటుందని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. కాంగ్రెస్ పెద్దలకు డబ్బులందించడానికి మూసీ ప్రాజెక్టును ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. ఈ రోజు రాజేంద్రనగర్ శాసన సభ నియోజకవర్గం పరిధిలో మూసీ పరివాహక ప్రాంతాన్ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఈటల రాజేందర్ సందర్శించారు. అనంతరం ఈటల విలేకరులతో మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల అమలు ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే హైడ్రా మూసీ ప్రాజెక్టును ముఖ్యమంత్రి తీసుకువచ్చారని ఆరోపించారు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లను కూల్చివేస్తే సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభావిత కుటుంబాలకు బీజేపీ అండగా నిలుస్తుందని మరోసారి హామీ ఇచ్చారు.

**SHANKAR**

-----------------------

**HELMET**

నాణ్యత లేని హెల్మెట్లను వినియోగించకుండ వినియోగదారులకు అవగాహన కల్పిచడం లక్ష్యంగా వినియోగదారుల వ్యవహారాల శాఖ దేశ వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. హెల్మెట్ తయారీ సంస్థలు, రిటేలర్లు, ద్విచక్ర వాహనదాలకు ఈ సందర్భంగా అవగాహన కల్పిస్తారు. వాహనదారుల జీవితాలు హెల్మెట్ల వినియోగంపై ఆధారపడి ఉన్నందున నాణ్యత రహిత హెల్మెట్లను మార్కెట్ నుంచి తొలగించి బీఐఎస్ ధృవీకరణ గల హెల్మెట్లను వినియోదించడానికి జాతీయ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి కరే తెలిపారు.

**NSD**

------------------------

**సిరిసిల్ల జిల్లా కలెక్టర్**

పోలీస్ అమరుల త్యాగాలు వృదాకావాని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలితంగా ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారని అన్నారు.

**PTC**

------------------------

**CRICKET**

భారత్, న్యూజిలాండ్ ల మధ్య పూణెలో జరిగిన రెండో టెస్టు మ్యాచ్ లో న్యూజిలాండ్, భారత్ పై 113 పరుగుల తేడాతో ఆట మూడవ రోజునే విజయం సాధించింది.

**NSD**

-------------------------